ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 20.05.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వివాదాస్పద కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్ట్ పై దర్యాప్తులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుతో సహా పలువురు రాజకీయ ప్రముఖులకు కాళేశ్వరం కమిషన్ – ఈ రోజు నోటీసులు జారీ చేసింది.
2. దేశంలోని 18 రాష్ట్రాల్లో 20 చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వివిధ వర్గాల ప్రజల అభిప్రాయాల ఆధారంగా భూ భారతి చట్టం రూపొందించామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.
3. దేశ వ్యాప్తంగా 103 అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల ప్రారంభోత్సవంలో భాగంగా పునరుద్దరించిన - బేగంపేట్ రైల్వే స్టేషన్ తో సహా కరీంనగర్, వరంగల్ రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎల్లుండి వర్చువల్ గా ప్రారంభిస్తారు.
4. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఈరోజు న్యూఢిల్లీలో డిపో దర్పణ్, అన్నా మిత్ర, అన్నా సహాయత యాప్‌లను ప్రారంభించారు.

--------------------

**COMMISSION**

వివాదాస్పద కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పై జరుగుతున్న దర్యాప్తులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుతో సహా కీలక రాజకీయ

ప్రముఖులకు జస్టిస్ పినాకీ చంద్ర ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం కమిషన్ - నోటీసులు జారీ చేసింది. జూన్ 5న చంద్రశేఖర్ రావు, జూన్ 6న మాజీ మంత్రి టి. హరీష్ రావు, జూన్ 9న - బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ ను కమిషన్ ఎదుట హాజరు కావాలని సమన్లు జారీ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ కూలిపోయిన తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం మార్చి 2024లో అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, పనితీరుపై దర్యాప్తు చేయడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలో న్యాయ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కొనసాగుతున్న విచారణకు అనుగుణంగా ప్రభుత్వం ఇప్పటివరకు ఏడుసార్లు కమిషన్ పదవీకాలాన్ని పొడిగించింది.

**DESK**

-------------------

**PONGULETI - PDPL**

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి  చట్టం - దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని - రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తమ ప్రజా ప్రభుత్వం - దేశంలోని 18 రాష్ట్రాల్లో 20 చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వివిధ వర్గాల ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని భూ భారతి చట్టం తయారు చేశామని తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం - 2025 పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ రోజు పాల్గొన్నారు. భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నారు.

-------- **BYTE PONGULETI** --------

**PTC/PDPL**

-----------------------

**PM-AMRIT BHARAT**

దేశ వ్యాప్తంగా 103 అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల ప్రారంభోత్సవంలో భాగంగా పునరుద్ధరించిన - బేగంపేట్ రైల్వే స్టేషన్ సహా కరీంనగర్, వరంగల్ రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎల్లుండి వర్చువల్ గా ప్రారంభిస్తారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద బేగంపేట్ రైల్వే స్టేషన్ ను 26 కోట్ల 55 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఆధునీకరించారని, - దక్షిణ మధ్య రైల్వే ప్రజా సంబంధాల ముఖ్య అధికారి ఎ.శ్రీధర్ తెలిపారు.

------- **BYTE A. SRIDHAR** ----------

**NSD**

-----------------------

**ADD AMRIT BHARAT**

వరంగల్ రైల్వే స్టేషన్ పునః ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. అమృత్ స్టేషన్ల పథకంలో భాగంగా 25 కోట్ల రూపాయల వ్యయంతో వరంగల్ రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ శ్రీరామమూర్తి ఆకాశవాణికి తెలిపారు.

----------- **BYTE SRIRAMAMURTHY** --------

**PTC**

-----------------------

**MISS WORLD**

హైదరాబాద్ లో జరుగుతున్న మిస్ వరల్డ్ పోటీలు ఈ ఉదయం టీహబ్ లో మొదలయ్యాయి. ఈరోజు, రేపు జరిగే పోటీల్లో - పోటీదారులకు - తమ సృజనాత్మకత, భావ ప్రకటనా నైపుణ్యాలు ప్రకటించే అవకాశం వస్తుంది. అలాగే తమకు స్ఫూర్తిని అందించే విషయాల గురించి తమ భావాలను వ్యక్తం చేసే వీలుంటుంది. పోటీదారుల్లో అమెరికా-కరేబియన్ ఖండానికి చెందిన వారు ఈ ఈవెంట్లలో పాల్గొంటారు. యూరోప్, ఆసియా ఓసియానా దేశాల ప్రతినిధులు - రేపు పోటీ పడతారు. మిస్ వరల్డ్ మిషన్ - బ్యూటీ విత్ ఎ పర్పస్ అనే ఇతివృత్తానికి సంబంధించి, స్వచ్ఛంద సేవ, సమాజ హిత ప్రాజెక్టులు, తదితర అంశాలలో పోటీదారులు - తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ పోటీలు అవకాశం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

**MSL**

------------------------

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

----------------------------

**METRO**

ఇటీవలే పెంచిన మెట్రో ఛార్జీలను సవరిస్తూ హైదరాబాద్ మెట్రో రైలు - నిర్ణయం తీసుకుంది. పెంచిన ఛార్జీలను 10 శాతం తగ్గించింది. ఈ నెల 24 నుంచి తగ్గించిన ధరలు అమల్లోకి వస్తాయి.

**PN**

-------------------------

**JOGULAMBA GADWALA**

జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బోయ నాగరాజు ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జమ్ము కాశ్మీర్లో పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర కు సంఘీభావంగా భారత సైనికులకు మద్దతుగా ఈ ర్యాలీ నిర్వహించారనని అన్నారు.

**PTC**

-----------------------------

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

ఆర్టీసీలో బస్సుల కొనుగోలు, నియామకాలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నుండి ముంబై కి రెండు ఏసీ బస్సులను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్ కి, ప్రతి పుణ్యక్షేత్రానికి బస్సులు నడిపేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలిపారు.

----------- **BYTE PONNAM** ------------

**PTC**

-----------------------------

**JOSHI-LAUNCH**

కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రి ప్రహ్లాద్ జోషి ఈరోజు న్యూఢిల్లీలో డిపో దర్పణ్, అన్నమిత్ర, అన్నసహాయత యాప్‌లను ప్రారంభించారు. డిజిటల్ ఆవిష్కరణల ద్వారా దేశ ఆహార భద్రతను ముందుకు తీసుకెళ్లాలనే ప్రభుత్వ లక్ష్యంతో ఈ యాప్‌లు అనుసంధానించబడ్డాయి. ఈ సందర్భంగా జోషి మాట్లాడుతూ.. ఈ యాప్‌లు ఇ-గవర్నెన్స్ కు సాధనంగా, దేశంలోని వ్యవసాయ మౌలిక సదుపాయాలు, ప్రజా పంపిణీ వ్యవస్థను ఆధునీకరించడంలో సహాయపడతాయని అన్నారు.

**NSD**

-----------------------------

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా జిల్లా పోలీసు యంత్రాంగం పనిచేస్తోందని భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు. ఈరోజు చత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన చెన్నాపురంలో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ విక్రాంత్ మాట్లాడుతూ.. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

----------- **BYTE VIKRANTH** ------------

**PTC**

----------------------------

**WEATHER**

రానున్న 24 గంటల్లో రాష్ట్రంలో కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. కాగా గడిచిన 24 గంటల్లో ఆదిలాబాద్‌లో 40.3 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైందని వాతావణ శాఖ తెలిపింది.

**PN**

----------------------

**IPL**

ఐపిఎల్ 2025 క్రికెట్ లో భాగంగా, ఈరోజు - ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో - చెన్నై సూపర్ కింగ్స్ జట్టు, రాజస్థాన్ రాయల్స్ జట్టుతో ఆడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది.

కాగా, నిన్న లక్నోలో జరిగిన మ్యాచ్ లో - సన్‌రైజర్స్ హైదరాబాద్ - లక్నో సూపర్ జెయింట్స్ పై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

**NSD**

----------------------

**ఎండ్**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

----------------------

**COMMISSION:** The Justice Pinaki Chandra Ghosh-led Kaleshwaram Commission has issued notices to key political figures, including former Chief Minister Chandrashekar Rao as part of the ongoing investigation into the controversial Kaleshwaram Lift Irrigation Project. He has been summoned to appear before the Commission on June 5, while former Minister T. Harish Rao has been asked to attend on June 6, and BJP MP Etela Rajender on June 9. In the wake of the Medigadda barrage collapse, the State government constituted a judicial inquiry commission in March 2024, led by former Supreme Court judge Justice PC Ghosh, to investigate the construction and functioning of the Annaram and Sundilla barrages. The government has extended the Commission's term seven times so far to accommodate the ongoing inquiry. DESK 11

**WEATHER:** Heavy rain is likely to occur at isolated places in Karimnagar, Peddapalli, Jayashankar Bhupalpally, Mulugu, Vikarabad, Sangareddy, Mahabubnagar, Nagarkurnool, Wanaparthy, Narayanpet, Jogulamba Gadwal districts of State during the next 24 hours. The Meteorological Centre said in its daily weather report today that thunderstorms accompanied by lightning and gusty winds are likely to occur at isolated places in all districts during next 24 hours. Thunderstorms accompanied by lightning and gusty winds likely to occur at isolated places in State in next 48 hours. The maximum temperature of 40.3 degrees Celsius was recorded at Adilabad in Telangana, the report added.PN 9

**MISS WORLD:** The Head-to-Head Challenge of the 72nd Miss World Festival began today at T-Hub, Hyderabad’s premier innovation and entrepreneurship hub. This key event offers all Miss World contestants a platform to express their views

and present their social projects. They will also share stories that inspired them. Today Americas/Caribbean and Africa beauty contestants participated while Europe/Asia and Oceania beauty contestants will participate tomorrow. A major highlight of the Head-to-Head Challenge is its focus on Beauty With a Purpose—the cornerstone of Miss World's mission to empower women through charitable work and community-driven initiatives. Contestants will showcase not only their impactful projects but also their vision for a more compassionate and equitable world an official statement said. **(ONLY FOR URDU)(TELUGUMIDDAY) 11**

**CONDOLENCES:** Chief Minister Revanth Reddy today expressed deep sorrow over the passing away of Prof. Jayant Narlikar, one of India's most eminent astrophysicists and a towering figure in the global scientific community. In a message, Revanth said Prof. Narlikar's extraordinary contributions to astrophysics has left an indelible mark on modern science. Chief Minister extended his heartfelt condolences to Prof. Narlikar's family and loved ones. PN 6

**METRO:** L&T Metro Rail (Hyderabad) Limited has announced a 10 per cent discount on the newly revised fares, across all fare zones in three metro corridors. The discount will come into effect from May 24. The decision has been taken after carefully considering passenger feedback and reflecting the organization's commitment to enhancing commuter affordability while maintaining financial prudence, L&TMRHL said in a statement. PN 6

**COMMITTEE:** State Backward Classes Welfare Minister Ponnam Prabhakar said State government has constituted a six-member committee to conduct a comprehensive probe into the major fire accident that took place at Gulzar Houz near Charminar in old city on Sunday. The Hyderabad in-charge Minister Ponnam Prabhakar in a statement that the committee would conduct a detailed probe into the incident and submit a comprehensive report to Chief Minister Revanth Reddy.

After getting the report, the Chief Minister, Deputy Chief Minister Mallu Bhatti Vikramarka and senior officials will review and take necessary action he said. The committee members include GHMC Commissioner RV Karnan, Hyderabad Collector Anudeep Durashetti, Hyderabad Commissioner of Police CV Anand, Fire Services Director-General Y Nagi Reddy, Hydra Commissioner AV Ranganath and TSSPDCL Musharraf Faruqui. PN 12

**PM- Amrit Bharat :** Prime Minister Narendra Modi will virtually inaugurate the redeveloped Begumpet railway station on Thursday, as part of inauguration of 103 Amrit Bharat stations nationwide. The Karimnagar and Warangal railway stations in Telangana which were renovated will also be opened to the public.SCR Chief Public Relations Officer, A Sridhar, said Begumpet railway station has been redeveloped into a modern transit hub, reflecting the rich heritage of Telangana under the Amrit Bharat Station Scheme at an estimated cost of 26 crore 55 lakh rupees. (SB) NSD 7

**PONNAM:** State BC welfare Minister Ponnam Prabhakar said RTC will purchases new buses and also take up recruitment. The minister along with government whip Adi Srinivas flagged off two new AC buses to Mumbai at Vemulawada in Rajanna Sircilla district today. Speaking on the occasion the minister said on the request from people of the State staying in Mumbai, the government introduced the new services. He said in the coming days new services will be introduced from Sircilla district to Hyderabad and other pilgrim centres. PTC/RS 7(SB)

**IPL:** In IPL Cricket, Chennai Super Kings will face Rajasthan Royals at the Arun Jaitley Stadium in Delhi this evening at 19:30 hrs. The match between Chennai and Rajasthan is a battle for pride, as both teams are already out of playoff contention. They sit at the bottom of points table, with just three wins each. NSD

**JOSHI-LAUNCH:** Union Minister for Consumer Affairs, Food and Public Distribution Pralhad Joshi today launched the Depot Darpan, Anna Mitra, and

Anna Sahayata apps in New Delhi. The apps are aligned with government's aim of advancing the country's food security through digital innovation. Speaking on the occasion, Joshi said the apps, as a tool of e governance, will help in modernising agricultural infrastructure and Public Distribution System of the country. He reiterated government's commitment to provide every benefit to the individual standing at the end of the line. **(Byte-JOSHI)** The Depot Darpan mobile app will allow supervisory officials to track warehouse performance. NSD 9

**PADMA AWARDS**: Union Ministry of Home Affairs has invited nominations for Padma Awards 2026. The nominations can be submitted online through Rashtriya Puraskar Portal till 31st of July. The Ministry in a statement said that the nominations should contain all relevant details specified in the format available on the above said Portal, including a citation in narrative form. NSD 5

**POLICE:** The Bhadradri Kothagudem police under operation Community Connect programme providing education, health and transport facilities to tribals living in the Maoists affected areas of the district. The district Additional SP Vikranth Kumar Singh with his team distributed essential commodities to tribal families and clothes to tribal children. Speaking to Akashvani Additional SP said the police will be a helping hand to people living in the Maoist affected areas**. (SB)**

**PTC/BKGM 6**

**ADD MISS WORLD**: The participants made their case in front of a global audience.

**HEADLINES**

1. The Kaleshwaram Commission issues notices to former Chief Minister Chandrashekar Rao as part of the ongoing investigation into the controversial Kaleshwaram Lift Irrigation Project
2. Prime Minister Narendra Modi will virtually inaugurate the redeveloped Begumpet railway station along with Karimnagar and Warangal on Thursday, as part of inauguration of 103 Amrit Bharat stations nationwide.

3. Union Minister for, Food and Public Distribution Pralhad Joshi launches the Depot Darpan, Anna Mitra, and Anna Sahayata apps in New Delhi.
4. State government constitutes a six-member committee to conduct a comprehensive probe into the major fire accident that took place at Gulzar Houz near Charminar in old city on Sunday.

**ORDER**

COMMISSION – PM AMRIT BHARAT – JOSHI LAUNCH – PONNAM -

**BREAK**

MISS WORLD – METRO – COMMITTEE – POLICE - WEATHER – IPL - CONDOLENCES – PADMA AWARDS – OTHER ITEMS IF ANY….